

## భట్టి ప్రచారానికి బ్రహ్మరథం


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 12, నవంబర్ 2023 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# 2018కి ముందు
# నీ స్థానికత ఎక్కడ?

- మైక్ ఇస్తే రెండు నిమిషాలు మాట్లాడలేని గొప్ప చరిత్ర నీది
- పాలేరు నియోజకవర్గం అంతటా దళితబంధు ఇస్తాం
- ఆత్మీయ సమావేశంలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

హైదరాబాదులో సెటిలై బాగా డబ్బులు సంపాదించి.. సరిగ్గా ఎన్నికలకు 15 రోజులు ముందు వచ్చి..కాంగ్రెస్ సీట్ పై గెలిచి స్థానికులు, స్థానికేతరులు అని మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని సిపిఐ పార్టీ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్‌లో గల 'మా' కాంప్లెక్స్‌లో శనివారం సయ్యద్ సాదిఖ్ అలీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను ఖమ్మం జిల్లా బిడ్డను ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయాలు చేశాను. చేస్తున్నానన్నారు. అన్ని గ్రామాలు తనవేనని ప్రజ లంతా నా కుటుంబ సభ్యులే అన్నారు. మైక్ ఇస్తే సరిగ్గా రెండు నిమిషాలు కూడా తన మనసులో మాట చెప్పలేని గొప్ప చరిత్ర ఉన్న వారంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు ఎమ్మెల్యేగా దీవిస్తే పాలేరులో ఇప్పుడు నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని విమర్శించారు. అందులోనూ రూరల్ మండలంలో ఓ షాడో ఎమ్మెల్యే ఉన్నాడని, అతను చేసే దౌర్జన్యాలు, కబ్జాలు ఇతరత్రా పనులు అన్ని ఇన్ని కావన్నారు. ఐదేళ్లుగా జరిగిన అరాచకాలు అన్నిటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తగిన బుద్ధి చెప్పబోతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సెక్యులర్ పార్టీకి ప్రజలంతా మద్దతు తెలపాల న్నారు. కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజలు మిగతా 2లో..

## నగరంలో పువ్వాడ
# రోడ్ షో..



## ఖమ్మం, పాలేరులో చెల్లని రూపాయి
# మళ్ళీ ఖమ్మం వచ్చింది

- కాంగ్రెస్‌కు పదవి ఇస్తే అది అహంకారం అవుతుంది
- నాకిస్తే ఖమ్మం ప్రజలకు అలంకారం అవుతుంది

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:

వెనకటికి ఒక నానుడి ఉండేది.. మట్టి పనికి పోవాలన్నా మనోడు ఉండాలి.. పరాయి వాడు ఉంటే మోసం చేస్తాడు జాగ్రత్త.. అని ఉండేదని ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి పరయివాడు అని నేను ఇక్కడి వాడిని ఖమ్మం లోకల్ అని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 6వ డివిజన్ ప్రశాంతి నగర్ నందు కార్పొరేటర్ మిగతా 2లో..



# 2018కి ముందు నీ స్థానికత ఎక్కడ?



(మొదటి పేజీ తరువాయి..)

సుఖ సంతోషాలతో విరజిల్లుతారన్నారు. మీ మనసుల్లో ఉన్న శీనన్నగా వచ్చానని, మీ అమూల్య మైన ఓటు హస్తం గుర్తుపై వేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం భగత్ వీడు తండా బీఆర్ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపిటిసి, 100 కుటుంబాలు పొంగులేటి సమక్షంలో చేరాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మద్దిమల్లారెడ్డి, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, వెంపటి వెంకన్న, కళ్లెం శేశిరెడ్డి, ప్రతిమా చారి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ నాయకులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, ముత్తగూడెం సిపిఐ ఎంపీటీసీ మొహమ్మద్ జాస్మిన్, యువజన సంఘం నాయకులు మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి, వెంపటి రాము, ఉపేందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నటుడు చంద్రమోహన్ మృతికి నామ సంతాపం

**ఖమ్మం, నవంబర్ 11, కెరటం న్యూస్**



ప్రముఖ సినీ నటులు మల్లంపల్లి చంద్రమోహన్ మృతికి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి పలు ఫిలింఫేర్, నంది, ఉత్తమ అవార్డులు సొంతం చేసుకున్న చంద్రమోహన్ మృతి చిత్ర పరిశ్రమకు తీరని లోటని నామ విచారం వ్యక్తం చేశారు. విలక్షణమైన నటనతో ప్రేక్షకులను మెప్పించి, ప్రశంచ లందుకుని, తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని , వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు. దాదాపు 932 చిత్రాల్లో నటించిన చంద్రమోహన్ హీరోగానే కాకుండా విభిన్న పాత్రలు పోషించి,ప్రేక్షకుల మనసు దోచుకున్నారని అన్నారు. ఆయన నటన చిరస్మరణీయం అన్నారు. తమిళ చిత్రాల్లో కూడా ఆయన రాణించారని అన్నారు.సిరిసిరిమువ్వ లాంటి ఎన్నో ఆణిముత్యం లాంటి చిత్రాలు చేశారని నామ కొనియాడారు.

# భట్టి ప్రచారానికి బ్రహ్మరథం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ అభ్యర్థి భట్టి విక్రమార్క ప్రచారానికి చింతకాని మండలంలో అపూర్వస్పందన లభిస్తోంది. ఇండ్లు, ఇంటి స్థలాలు ఇప్పించిన భట్టి కే మా మద్దతు అంటున్న చింతకాని ప్రజలు విన్నవించారు. ముఖ్యంగా గాంధీ నగర్, అనంతసాగరం, బొప్పారం గ్రామాల్లో భట్టి ప్రచారానికి ఘన స్వాగతం లభించింది. ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు రైతులు యువకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విజయోత్సవ ర్యాలీని తలపిస్తున్న ఎన్నికల ప్రచార ర్యాలీగా ఉందన్నారు. అభిమాన నాయకుడి పై బంతిపూలు చల్లుతూ, హారతులు పడుతూ స్వాగతం పలుకారు. ఆప్యాయంగా పలకరిస్తూ అందరికి అభివాదం చేస్తూ ప్రచారం చేస్తున్న భట్టి ముందుకు కదిలారు. ఎన్నికల ప్రచారంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ... కొట్లాడి కోరి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే మనం బాగుపడాలని ఉమ్మడి రాష్ట్రంలో కంటే మెరుగ్గా బతకాలని ఆ పరిస్థితులకు భిన్నంగా మన బతుకులు ఉంటే తెలంగాణ తెచ్చుకున్నది దేనికని ప్రశ్నించారు. పది సంవత్సరాలుగా రేషన్ కార్డు ఇవన్నీ బిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో సంపద ఏమైంది? పేదలకు రేషన్ కార్డు ఇవ్వడానికి కూడా నిధులు లేవా? అని ప్రశ్నించారు పది సంవత్సరాలుగా ప్రజల సంపదను బిఆర్ఎస్ పాలకులు దోచుకున్నారు- దాచుకున్నారు. అందుకే తెలంగాణ అభివృద్ధి జరగలేదన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారం కొరకే కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి ఆరు గ్యారెంటీలు తీసుకువచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే ఇక పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తాం ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచుతామని తెలిపారు. ఆరు గ్యారెంటీ ల హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేయించే బాధ్యత మాదేనని అన్నారు. ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందాం ప్రజల సంపదను. అందరం పంచుకుందామని అన్నారు. రాష్ట్ర సంపదను అందరికీ అందించడానికి 6 గ్యారంటీలు తీసుకువచ్చామని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.



## ఖమ్మం, పాలేరులో చెల్లని రూపాయి

# మళ్ళీ ఖమ్మం వచ్చింది

(మొదటి పేజీ తరువాయి..)



నాగండ్ల కోటేశ్వరరావు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినా ఓడినా ఇక్కడ ఉండదు.. రాత్రి అయితే హైద్రాబాద్.. లేక సత్తుపల్లి పోతాడు.. కానీ నేను ఇక్కడే ఉంటా.. నేను లోకల్ అని అన్నారు. రద్దయిన నీ రాజకీయ జీవితాన్ని కేసీఆర్ గారు పిలిచి మంత్రి పదవి ఇస్తే.. కేసీఆర్ గారినే మోసం చేసావు. నిన్ను నమ్మి పదవి ఇస్తే నువు చేసింది ఏమీ లేదు.. గుండు సున్నా.. నువ్వే గెలవలేదు.. ఇంక ప్రజలకు ఏం చేస్తాడన్నారు. నీకు ఇచ్చిన మంత్రి పదవి ని కూసుమంచి నుండి దమ్మపేట అవతల వరకు 300 ఎకరాలు పామాయిల్ తోటలు కొనుక్కుని మంచిగా స్థిర పడ్డావు.. ప్రజలకు చేసింది ఏముంది చెప్పలన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల స్వరూపాన్ని చూస్తే.. అభివృద్ధికి అభివృద్ధి నిరోధకులకు జరుగుతున్న ఎన్నికలు ఇవి. కాంగ్రెస్‌కు పదవి ఇస్తే అది ఖమ్మంకు అపకారం అవుతుంది.. అదే పదవి ఇస్తే అది ఖమ్మం ప్రజలకు అలంకారం అవుతుందన్నారు. నేను వజ్రాయుధం లాంటి వాడను.. నన్ను ఇప్పుడు కాపాడుకుంటే జీవితాంతం మీరు గర్వపడేలా ఖమ్మంను అభివృద్ధి చేసి మీకు అప్పగిస్తామన్నారు. ఖమ్మం, పాలేరులో చెల్లని రూపాయి మళ్ళీ ఖమ్మం వచ్చింది.. వొద్దు అని వెళ్లగొట్టినా మళ్ళీ తగుదునమ్మా అంటు ఖమ్మం వచ్చారు.. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈసారి శాస్వతంగా రాజకీయాల నుండి ఇంటికి పంపించాలి అని కోరారు. స్వరాష్ట్రం కోసం 14ఏళ్ల పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణ ను అభివృద్ధి చేస్తూ ఒడ్డుకు తెచ్చిండు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక ఖమ్మంలో అనేక పార్కులు, త్రాగునీటి కోసం ప్రత్యేక కార్యాచరణ చేయడం జరిగిన విషయం గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు కనీసం త్రాగునీరు వస్తుండేనా.. కరెంట్ సరిగ్గా ఉండేనా చెప్పాలి అన్నారు. ఇప్పుడు ఇంటింటికీ త్రాగునీరు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాక ముందు ఖమ్మం నగరంలో కేవలం 25 వేల నల్లా కనెక్షన్స్ మాత్రమే ఉండేవి అని, కానీ నేను వచ్చాక 75 వేల కనెక్షన్స్ ఉన్నాయని, అందుకు తగ్గ ఇంటర్నల్ పైప్ లైన్ కనెక్షన్స్ వేసి 7 ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్స్ ను 24 ఓవర్ హెడ్ ట్యాంక్ ను పెంచి ప్రతి రోజూ ఇంటింటికీ త్రాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు.

ఇంకా ధౌర్భాగ్యం ఏంటంటే నేను మంత్రి అయిన తరువాత ఖమ్మంలో ఇంత అభివృద్ధి చేస్తే అదంత నేనే చేశాను అని చెప్పుకుంటున్నాడు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి. ఇదంత తట్టుకోలేక బ్యాలెన్స్ తప్పు మాట్లాడుతు న్నాడు. కొన్ని రోజులు అయితే ఖమ్మం ఖిల్లాను నేనే కట్టించిన అని చెప్తాడెమో.. మహంకాళీ లక్ష్మీ నారాయణ, గుండెటి మాధవరావు, జగన్మోహన్ రావు, జగదీష్, తిరుపతి రావు, దేవభక్తుని కిషోర్ బాబు పాల్గొన్నారు.

# నగరంలో పువ్వాడ రోడ్ షో..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని 25, 26, 37, 38వ డివిజన్లలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీధుల్లో రోడ్ షో నిర్వహించి ఓటర్లను పలకరిస్తూ.. తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలు మీ ఇంటికి స్వయంగా నేనే అందించానని అన్నారు. మనం ఎంతో ప్రేమగా పెంచుకున్న ఖమ్మంను కాంగ్రెస్ చేతిలో పెట్టి మళ్ళీ ఆగం చేసుకుందామా గమనించాలి అన్నారు. ప్రతి డివిజన్ లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ లు వేసుకున్నామని, ఇంకా అద్భుతంగా చేసుకోవాలి అంటే మళ్ళీ మన ప్రభుత్వం రావాలి అని వివరించారు. గ్యారెంటీ లేని పార్టీ కాంగ్రెస్.. 60ఏళ్లు పాలించి ఖమ్మం కు చేసింది శున్యం అని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే అభివృద్ధిని పరిచయం చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ భీమా.. ప్రతి ఇంటికి ధీమా.. ను కల్పిస్తుందన్నారు. గెలిచిన తరువాత అన్నపూర్ణ పథకం ద్వారా మార్చ నెల నుండి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి సన్న బియ్యం ను ఇవ్వనున్నామని, కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకం ద్వారా రూ.15లక్షల వరకు మెడికల్ అసిస్టెన్స్ ను పెంచనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్యాస్ సిలిండర్ రూ.400 కే ఇస్తామని ప్రకటించారు. కేసీఆర్ చెప్పారు అంటే చేసి చూపిస్తారు అని అన్నారు. ఈ నెల 16వ తేదీన ఖమ్మం లో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర హెూం శాఖ మంత్రి మెహమూద్ అలీ ఖమ్మం పర్యటన ఉందని, పలు డివిజన్లలో పర్యటిస్తారని, అనంతరం సాయంత్రం 4గంటలకు బహిరంగ సభ ఉంటుందని అన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ, డెప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, కార్పొరేటర్ లు గోళ్ళ చంద్రకళ వెంకట్, ఆలీయా షౌకత్ అలీ, సీనియర్ నాయకులు జహీర్ అలీ, మెహబూబ్ అలీ, పల్లా రాజశేఖర తదితరులు పాల్గొన్నారు.





## మదన్ లాల్ గెలుపునకు
# ఇంటింటి ప్రచారం..

**వైరా, కెరటం న్యూస్ :**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డు రాజశేఖర్ నగరంలో వైరా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థిస్తూ బాణోత్ మదన్ లాల్ కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి ఒక్కరికి కేసీఆర్ సంక్షేమ పథకాలను చూపిస్తూ కెసిఆర్ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మనం దరిలో ఒకడిగా ఉండే మన కుటుంబ సభ్యుల ఉంటూ ఆపద వస్తే అండగా ఉంటూ సమస్యల పై స్పందించే వ్యక్తి బాణోత్ మదన్ లాల్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాణోత్ మదన్ లాల్ కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, మాదినేని దుర్గాప్రసాద్ ,షేక్ బీబాసాహెబ్, విలాసాగరం నరేష్ ,విలాసాగరం సురేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరయ్య,డాక్టర్ కాపా మురళి క్రిష్ణ,కౌన్సిలర్ లు డాక్టర్ కౌటయ్య,మాదినేని సునీత ప్రసాద్,దోంతేబోయన వెంకటేశ్వర్లు, లాగడపాటి ప్రభాకర్, మాదినేని ప్రసాద్, గుమ్మడదల వెంకట నారాయణ, తన్నీరు జ్యోతి, వజినేపల్లి చక్రవర్తి, ఉయ్యూరి రమ క్రిష్ణ, నందిగమ మనోహర్, తన్నీరు కిషోర్, మంచికంటి అప్పారావు, పణీతి సురేష్, ఏలురి నరసింహారావు, సుకవరపు శ్రీనివాస్ రావు, విలసాగరం నరేష్, పసుపులేటి సురేష్, నల్లగొండ నాని, మదుపల్లి క్రిష్ణ, ముదిగొండ పుల్లయ్య, మన్నేపల్లి శ్రీనివాస్ రావు, మాచర్ల శంకర్, గుడిమేట్ల రవి,కర్నాటి భద్రయ్య, రాజేష్, సోమవారం వల్లేపు రాము తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలపై బీజేపీ, బీఆర్ఎస్‌ది
# ఒకటే వైఖరి

- పదేళ్లుగా మైనారిటీ సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు
- కాంగ్రెస్‌తోనే మైనారిటీలకు లబ్ధి.. నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



మైనారిటీల అభివృద్ధిపై టీఆర్ఎస్, బీజేపీది ఒకటే వైఖరి అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆరోపించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్, బీజేపీ రెండు పర్యాయాలుగా అధికారంలో ఉన్నాయని ఈ రెండు ప్రభుత్వాలు మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. అధికారంలోకి రాగానే మైనారిటీల 4శాతం రిజర్వేషన్ ను 12 శాతానికి పెంచుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్‌కు రెండు పర్యాయాలుగా మైనారిటీలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. రిజర్వేషన్లను పెంచడంలో వక్ఫ్ ఆస్తులను కాపాడడంలో విఫలం చెందిన బిఆర్ఎస్ కు మైనారిటీ ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గతంలో కూడా 1993 లో మైనారిటీ సంక్షేమ శాఖ ప్రారంభించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సే అని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అధికారంలోకి రాగానే మైనారిటీల ఆర్థిక అభ్యున్నతి సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మైనారిటీ డిక్లరేషన్‌లో పొందుపరిచిన ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. మైనారిటీల సంక్షేమ బడ్జెట్ను 4వేల కోట్లకు పెంచనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ మైనారిటీ యువతకు, మహిళలకు సబ్సిడీ రుణాలు అందించేందుకు 1000 కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు తెలిపారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, ముస్లిం, క్రిస్టియన్, సిక్కులలో కొత్తగా పెళ్లయిన వారికి 1,60,000 ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన పార్టీకి ఒక్కసారి అవకాశం ఇచ్చి బంగారు తెలంగాణ సాకారనికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ మీడియా ఇంఛార్జి అనిల్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మైనారిటీ రాష్ట్ర నాయకులు రబ్బాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మాజి సిటీ సెంట్రల్ లైబ్రరీ ఛైర్మన్ అశ్రిఫ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి మనోహర్ నాయుడు,గౌస్, అబ్బాస్, ముఖ్రమ్, సమీర్, మస్తాన్, ముజీబ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం
# మద్దతు కాంగ్రెస్‌కే..




- ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

శనివారం నాడు ఖమ్మం నగరంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో నిర్ణయించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జాతీయస్థాయిలో బీసీ జనగణన చేపట్టే కార్యక్రమాన్ని చేపడతానని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అలాగే బీసీ డిక్లరేషన్ లో 42 శాతం స్థానిక సంస్థలలో బీసీలకు అవకాశం కల్పించాలి అనే నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వం బహుజనులను వ్యూహాత్మకంగా రాజ్యాధికారానికి దూరం చేసిందని బిఆర్ఎస్ పార్టీ దళిత బీసీల వ్యతిరేక పార్టీ అని ఆయన విమర్శించారు ఈనెల 30వ తారీకు నాడు జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా వాడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి తనయుడు తుమ్మల యుగంధర్ బీసీ సంఘం కార్యాలయాన్ని సందర్శించి తుమ్మల నాగేశ్వరరావుకి మాత్రమే కాదు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతును తెలపాల్సిందిగా కోరారు. అనంతరం ఎన్నికల ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి అజయ్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలోలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, మహాత్మ జ్యోతిబాపూలే ఐడియాలజీ సొసైటీ అధ్యక్షులు విజయ్ విజయ్ కుమార్, ప్రైవేట్ లెక్చర్ సంఘం జిల్లా అధ్యక్షులు పరసా రమేష్ , మహిళా విభాగం అధ్యక్షురాలు నలమాస సుగుణ, జిల్లా కార్యదర్శి గూడిద రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుసా వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మానుకోట ప్రసాద్ జిల్లా నాయకులు రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యాభివృద్ధికి బాటలు వేసిన యోధుడు
# మౌలానా అబుల్ కలాం ఆజాద్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ముందుగా మాజి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి అద్యక్షులు, ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు, మహ్మద్ జావేద్‌లు మాట్లాడుతూ.. మన దేశంలో విద్య అభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాదే అని గుర్తు చేశారు. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నమన్నారు. 1888 నవంబర్ లో జన్మించిన మౌలానా 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు రబ్బాని జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ , ఖమ్మం ఏఎంసీ మాజి ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా , సాధు రమేష్ రెడ్డి, మద్దినేని రమేష్, గజ్జెల్లి వెంకన్న, కొంటేముక్కల నాగేశ్వరరావు, సుకారాపు వెంకటేశ్వరరావు, నగర కాంగ్రెస్ నాయకులు ఏలూరి రవికుమార్ ,ఇబ్రహీం, ముజాహిద్దీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మయమైన చింతలతండా..



- ఊరంతా కాంగ్రెస్‌లోకి.. బీఆర్ఎస్ ఖాళీ
- పెద్దమొత్తంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి తండా వాసులు

ఖమ్మం బ్యూరో (కూసుమంచి), కెరటం న్యూస్

కూసుమంచి మండలం చింతలతండా గ్రామం అంతా కాంగ్రెస్ మాయమైంది.. ఇటీవలే కేశ్వాపురం గ్రామపంచాయతీ ఇంచార్జ్ సర్పంచ్ దరావత్ కోటమ్మ,భద్రు దంపతులతో పాటు మరికొంత మంది వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరగా శనివారం రోజున సర్పంచ్ కోటమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ పెంద్ర అంజయ్యగారు, సీడీసీ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు గారి ఆధ్వర్యంలో చింతలతండా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో భారీగా ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. చింతలతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు బానోతు గోపి, నాగేశ్వరరావు, ధరావత్ వెంకటేశ్వర్లు, మదు, రాందాస్, వెంకటేశ్వర్లు, సోమ్లా పార్టీలో చేరగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. చింతలతండా గ్రామ గిరిజనులకు సంపూర్ణ సపోర్టు ఉండాలని, సమస్యలను పరిష్కరించాలని కోరగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కచ్చితంగా అండగా ఉంటానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకుడు దరావత్ కృష్ణ, మాజీ సర్పంచ్ బానోతు లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు.

# కాంగ్రెస్‌కి భారీ షాక్

- నిదానపురంలో 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు, కొండపల్లి

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:

మధిర మండలంలో కాంగ్రెస్ పార్టీకి పార్టీకి చెందినవారు భారీ షాక్ ఇచ్చారు. మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో శనివారం నాడు జరిగిన టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..



# మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటుకు హామీ పట్ల హర్షం

## ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని నిర్ణయం..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన బీసీ డిక్లరేషన్‌లో మున్నూరు కాపుల అభ్యున్నతి కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు హర్షం వెలిబుచ్చారు..శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొత్తా సీతా రాములు, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి శెట్టి రంగరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కల్లూరి సోమనాధం, పసుపులేటి దేవెందర్, తాళ్లూరి హన్మంతరావు, సంపెట సంపెట నరసింగరావు , గంగిశెట్టి శ్రీనివాసరావు, సముద్రాల శ్రీనివాస్ , సిరంశెట్టి వేణు తదితరులు మాట్లడారు. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ లో నేడు అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు .. కాపులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ దశాబ్దాల అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రం లోని మున్నూరుకాపులంతా కాంగ్రెస్ అండగా నిలవాలని కోరారు.. కార్పోరేషన్ ఏర్పాటును ప్రకటిం చిన కర్నాటక సీఎం సిద్దరామయ్యకు, ఈ నిర్ణయం తీసుకోవడం లో కీలకపాత్ర పోషించిన వి. హన్నంతరావుకి కృతజ్ఞతలు తెలిపారు.




# స్మార్ట్‌కిడ్జ్‌లో ఘనంగా దీపావళి సంబురాలు





ఖమ్మం, నవంబర్ 12, కెరటం న్యూస్

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం దీపావళి సంబరాలు ఉత్సాహం గా జరిగాయి. పాఠశాల చిన్నారులు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాఠశాలలో ప్రమిదలు వెలిగించారు. కాలుష్య రహిత బాణసంచా కాల్చి ఆనందోత్సవాలు జరిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వెలుగులు పండుగ దీపావళి అందరి జీవితాలలో వెలుగులు నింపుతుందన్నారు. చిన్నారులకు ఎంతో ఇష్టమైన ఈ పర్వదినాన్ని ప్రమాదరహితంగా జాగ్రత్తలతో జరుపుకోవాలని కోరారు. తల్లితండ్రులు తమ పిల్లల జాగ్రత్తలు పాటించేలా శ్రద్ధ తీసుకోవాలిని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వైరా ప్రజలు నాకు ఒక పెద్ద కుటుంబం

## సేవ చేసే భాగ్యం మరోసారి కల్పించండి: మదన్‌లాల్

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

కొణిజర్లలో శనివారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణో త్ మదన్‌లాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చిన్న గోపతి ప్రచారం లో పాల్గొన్నా బాణోత్ మదన్ లాల్‌కు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం అనంతరం, పెద్దగోపతి, పెద్ద మునగాల, రెడ్డిగూడెం, సీతారాం పురం, కాచవరం, పాత కాచారం, చిన్నమునగాల గ్రామాల్లో మదన్‌లాల్ ఎన్నికల ప్రచారం కొనసాగింది,పలు చోట్ల మదన్ లాల్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాదన లాల్ మాట్లాడుతూ మీ ఇంటి బిడ్డల మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని అన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలు నాకు ఒక పెద్ద కుటుంబం అని ఆ కుటుంబానికి సేవ చేసే భాగ్యం మరోసారి నాకు కల్పించాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రంలో మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని అన్నారు. ఇంటి ముందుకే మిషన్ భగీరథ ద్వారా ప్రతి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యమై ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని మరోసారి నాకు కల్పించాలని కారు గుర్తుపై ఓటు వేసి నన్ను దీవించి అసెంబ్లీకి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోట్ల కవిత తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



## అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే

# యాదవ, కురుమలకు గొర్రెలిప్పిస్తాం

### యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

డీడీలు కట్టించుకుని నమ్మకద్రోహం చేసిన కెసిఆర్ ను యాదవ కురుమలు గద్దె దించాలని, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, డీడీలు కట్టిన యాదవ కురుమలందరికి 90 రోజులలో గొర్రెలు ఇప్పిస్తామని, సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కూసుమంచిలో నిర్వహించబడిన పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున దాదాపు 5000 మందికి పైగా యాదవ కురుమలు ఆటోలు ట్రాలీలలో తరలివచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి మల్లిబాబు యాదవ్ వారం రోజుల నుండి నియోజకవర్గంలో పర్యటించి యాదవ కురుమలనుకలిసి ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణం పోయినా మాట ఇస్తే కట్టుబడి ఉండే నమ్మకమైన యాదవ కురుమలు రాష్ట్రవ్యాప్తంగా 8135 సంఘాలుగా ఏర్పాటు చేసుకున్నారని, 354,791 మంది లబ్ధిదారులకుగాను 1,20,000 మందితో , ఖమ్మం జిల్లాలో దాదాపు 11,000 మంది లబ్ధిదారుల వద్ద డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇస్తానని నమ్మకద్రోహంతో మోసం చేసిన కెసిఆర్ మోసం చేశాడని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని,చెప్పి ఇవ్వకుండా మోసం చేశాడని, తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ ప్రకటనలు లేక నిరుద్యోగులు, గిట్టుబాటు ధర లేక కౌలు రైతులు, వ్యాపారస్తులు, చివరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కాంట్రాక్టర్లు సర్పంచులు కూడా, చేసిన పనులకు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, సస్యశ్యామలంతో కళకళలాడే తెలంగాణను నిలువునా దోచుకుని, రాష్ట్రాన్ని అప్పుల మయంగా, అవినీతిమయంగా మార్చిన కేసిఆర్ ను తప్పక ఓడించాలని పిలుపునిచ్చారు. యాదవ కురుమలకు నియోజకవర్గం స్థాయిలో గొర్రెల మార్కెట్ యార్డు నిర్మించాలని, ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలని, గొర్రెలకు బదులు దళిత బంధులాగా అకౌంట్లో నగదు బదిలీ చేయాలని,, ఎన్ఎల్ఎం స్కీముకు బ్యాంకు తో సంబంధం లేకుండా నేరుగా రుణాలు ఇప్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇప్పించాలని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు పుచ్చకాయల వీరభద్రం, వెన్నపూసల సీతారాములు, ఎనికె జానకి రామయ్య, మూడు ముంతల గంగరాజు బమ్మిడి శ్రీనివాస్, దుబ్బాకుల పిచ్చయ్య, దుబాకుల వెంకటేశ్వరరావు, చెన్ను వెంకటరమణ పల్లెబోయిన శ్రీనివాస్, లోడిగ వెంకన్న, పద్ది ఆగమయ్య, దొడ్డి సాంబయ్య, మేకల సైదులు, గూదే భద్రయ్య మెండే వెంకటేష్ బారి వీరభద్రం బారి శ్రీను చిలకల సీతారాములు చిలకల భూషయ్య, తదితర యాదవ ప్రముఖులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రెజొనెన్స్ శ్రీనగర్‌లో దీపావళి వేడుకలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ లో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రకరకాల ఆకారాలలో దీపాలను వెలిగించి కండ్లు మిరుమిట్లు గొలిపే విధంగా రంగు రంగుల కాంతివంతమైన కాకర వత్తులను వెలిగించి ఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గా? శ్రీ కొండా శ్రీధర్ రావు గారు అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీపావళిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని కాలుష్యాన్ని నిర్మూలించాలని ప్రత్యేకంగా తెలియచేసారు. దీపావళి ప్రత్యేకతను తెలియచేస్తూ చెడుపై మంచి విజయానికి సూచకంగా దీపావళిని జరుపుకుంటారని అందరి జీవితాలలో అంధకారం తొలిగి వెలుగు లు నిండాలని సుఖసంతోషాలతో ఉండాలని పిల్లలకు ఆశీస్సులను ఇచ్చారు. విద్యార్థులు దీపాలు, కాకర ఒత్తులు చిచ్చుబుడ్లు వంటి వాటిని వెలిగించి ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీమతి కొండా కృష్ణవేణి గారు పాల్గొని పర్యావరణ హి తమైన దీపాల వెలుగులతో దీపావళి జరుపుకో వాలని విద్యార్థులు టపాసులు కాల్చే సమయం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్న రావు ఉపాధ్యాయ, ఉపాధ్యాయే తర సిబ్బంది పాల్గొని దీపావళి సంబరాలను జరుపుకున్నారు.

## కారు గుర్తుపై ఓటేసి

# కమల్‌రాజుని గెలిపించండి

- నియోజకవర్గ అభివృద్ధికి లింగాల గెలుపు చారిత్రాత్మక అవసరం
- మధిరలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మల్లాది వాసు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

కారు గుర్తుపై ఓటేసి లింగాల కమల్ రాజు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మధిర మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు కోరారు. శనివారం నాడు మధిర మండలంలోని మాటూరుపేట గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభి వృద్ధి కోసం లింగాల కమల్ రాజు గెలుపు చారి త్రాత్మక అవసరమని తెలిపారు. తెలంగాణ రా ష్ట్ర అవతరణ అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అమలు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యావత్ దేశానికి ఆదర్శంగా ఉన్నాయని మనిషి జన్మించి మరణించేం తవరకు ప్రతి ఒక్క అవసరాన్ని తీర్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు.





## తుమ్మలను కలిసిన

# డబుల్ బెడ్‌రూం బాధితులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:**

ఆర్టీఐ కార్యకర్త కోయిన్నీ వెంకన్న ఆధ్వర్యంలో ఖమ్మంలోని డబుల్ బెడ్ రూం బాధితులు తుమ్మల ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఖమ్మంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తామని నమ్మించి మోసానికి పాల్పడిన దళారులకు తాము తలా రెండు నుంచి మూడు లక్షలు కట్టి మోసపోయామని మాజీ మంత్రి తుమ్మల ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా బాధితులు తమ నుంచి సుమారు రూ.5కోట్లు వసూలు చేసిన దళారులు నిలువునా మొసానికి పాల్పడ్డామని తెలిపారు. నిరుపేదలమైన తాము డబ్బులు అడిగితే మంత్రి అనుచరులు బెదిరిస్తున్నారని గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 9 తరువాత దళారులను చట్ట ప్రకారం శిక్షించి మీకు ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని తుమ్మల హామీ ఇచ్చారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీల్లో ఖమ్మం డబుల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

